## మరవంతే.. అదిరిపోద్దంతే!

అటు అరబిక్ కడలి అందం.. ఇటు సౌపర్ణికా నది చందం..! ఆ క్షారజలాలు ఈ నదిని తాకవు. ఈ అమృత బిందువులు.. ఆ సింధువును అప్పుడే చేరవు. నదీసంద్రం చెట్టపట్టాలేసుకున్న ఈ సుందర దృశ్యం కర్ణాటకలోని మరవంతే చెంత కనిపిస్తుంది. ఉడుపి జిల్లాలో ఉండే మరవంతే పర్యాటకులకు స్వర్గధామం. ముఖ్యంగా చిరుజల్లుల వేళ .. ఈ దారిన పోయేవారంతా.. కెరటాల హోరును, నదీమతల్లి తరంగాల జోరును పరికించి పులకించిపోతారు.

